



# మనం

MANAM చిత్తూరు । తిరుపతి

మంగళవారం 16 జూన్ 2026

4 పేజీలు





## పుష్పసుగంధాల మధ్య వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామివారి పుష్పయాగ మహోత్సవం

- పది రకాల పుష్పాలు, మూడు రకాల పత్రాలతో దివ్యార్చన



తిరుపతి(టిటిడి), జూన్ 15,మనం న్యూస్: కార్వేటినగరం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో సోమవారం నిర్వహించిన పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధల నడుమ జరిగింది. పుష్పాల పరిమళాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తులు స్వామివారి దివ్యానుగ్రహాన్ని ఆస్వాదించారు.

ఈ సందర్భంగా ఉదయం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేసి విశేషంగా పూజలు సమర్పించారు. అనంతరం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ తులసి, చామంతి, మల్లె, గన్నేరు, కనకాంబరం, రోజా, తామర, కలువ, మొగలిరేకులు తదితర పది రకాల పుష్పాలు, మూడు రకాల పవిత్ర పత్రాలతో స్వామి, అమ్మవార్లకు పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. పుష్పాల అలంకారంతో శోభాయమానంగా దర్శనమిచ్చిన ఉత్సవమూర్తులను దర్శించిన భక్తులు తన్మయత్వం చెందారు. బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాలలో తెలిసీ 2లో



అభివృద్ధితో

# విమర్శలకు చెక్ పెడదాం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళదాం

- చిత్తూరుఎంపీ,ఎమ్మెల్యేలు

చిత్తూరు జూన్15 మనం న్యూస్:ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగితే, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సమర్థంగా వంతంగా తిప్పికొట్టవచ్చునని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. అదే సమయంలో స్థానిక సంస్థాగత ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా మనం సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ సభను సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సంక్షేమ విజయోత్సవ సభల నిర్వహణకు సంబంధించి,, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత,జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి,టిడిపి, బిజెపి, జనసేన పార్టీ ముఖ్య నేతల సంయుక్త ఆధ్వర్యంలో సమీక్షించారు. ముందుగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ మహోన్నత వ్యక్తి సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం చిత్తూరు నియోజకవర్గాన్ని టాప్ 10లో నిలబెట్టిన చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కృషిని ఎంపీ దగ్గుమళ్ళ,కూటమి నాయకులు, కార్యకర్తలు కొనియాడారు..గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు మాట్లాడారు. తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, దీపం 2.0, స్త్రీ శక్తి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం లబ్ధిదారులు వారు పొందిన లబ్ధిని వివరించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను కొనియాడారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ...రెండేళ్ల కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఫలితంగా రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. సంక్షేమ పథకాలను ఎవరు అమలు చేస్తున్నారు? ఎలా లబ్ధి జరుగుతోందో లబ్ధిదారులకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనలు, సమర్థవంతమైన పాలనలో రాష్ట్రానికి భారీగా కంపెనీలు పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లభిస్తుంది అన్నారు. చిత్తూ రు నగర అభివృద్ధికి, రోడ్ల విస్తరణ కోసం 2లో

## గంగమ్మకు ఘనంగా జాతర




సోమల జూన్ 15 మనం న్యూస్:సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లెలో నడివీధి గంగమ్మకు ఘనంగా సోమవారం జాతర నిర్వహించారు. గ్రామదేవతగా కొలిచే గంగమ్మ విగ్రహాన్ని స్థానిక నడివీధిలో ప్రతిష్టించి పూజలు నిర్వహించి జంతుబలులు ఇచ్చారు. మహిళలు బోనాలు దీలు మోసుకెళ్లి అమ్మవారికి చెల్లించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని పల్లెలో పండుగ వాతావరణం నెలకొంది. బంధువులు స్నేహితులతో కుటుంబాలు కళకళలాడాయి. పెద్ద ఉప్పరపల్లి వీధులన్నీ విద్యుత్ దీపాలతో దగదగలాడాయి. అమ్మవారిని ప్రతిష్టించిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన పూల అలంకరణ ప్రజలను ఆకట్టుకుంది. సోమవారం రాత్రి గార్గేయ నది లో అమ్మవారికి జలాభిషేకం చేసి జాతర ముగించారు. జాతరలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## వాకర్స్ ఆరోగ్యమే మా ధ్యేయం




- 302 డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మీట్లో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు వెల్లడి
- వాకర్స్ క్లబ్బుల ఏర్పాటుకు కృషి

తిరుపతి జూన్15: వివిధ వాకర్స్ సంఘాల సభ్యుల ఆరోగ్యమే మా ధ్యేయమని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి రాజు వెల్లడించారు. ఆదివారం రాత్రి తిరుపతి యూత్ హాస్టల్ లో జరిగిన 302 డిస్టిక్ క్యాబినెట్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ వాకర్స్ సంఘాల సభ్యులకు మంచి ఆరోగ్యం అందించాలని సంకల్పంతో ఒరిస్సా తమిళనాడు కర్ణాటక తెలుగు రాష్ట్రాలలోని కార్పొరేట్ ఆసుపత్రులలో రాయితీ కింద వైద్య సేవలు అందించేందుకు ఎం ఓ యు సిద్ధం చేశామని ఈ మేరకు వాకర్స్ అందరికీ హెల్త్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 302 డిస్టిక్ గవర్నర్ రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిరాజు తోపాటు కోనేటి రవిరాజు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ముని కృష్ణయ్య, మాజీ గవర్నర్లు జగపతి రాజు గోపి డాక్టర్ రవి రాజు, మీడియా కోఆర్డినేటర్ సుకుమార్, శాంతి, సుబ్బారావు సాంబశివారెడ్డి, రామచంద్రరాజు, శంకర్ రాజు, గోపి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## తోతాపురి మామిడి రైతులకు

# గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి

- వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్



చిత్తూరు, జూన్ 15మనం న్యూస్:తోతాపురి మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైబ్రిడ్ జూమ్ సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు.కోకా-కోలా సంస్థ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, చిరంజీవి చౌదరి, సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఈడీఏ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ డైరెక్టర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో తోతాపురి మామిడి కొనుగోలు ధరలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎగుమతిదారుల అభిప్రాయాలు, రైతుల ప్రయోజనాలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక కలెక్టరేట్లో ఈ కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూచిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి కొనుగోలు ధరను కిలోకు రూ.7 చొప్పున ప్రారంభించి కొనసాగించినప్పటికీ, ఇతర ప్రాంతాల్లో తక్కువ ధరలు ఉండటంతో మార్కెట్లో అసమానతలు ఏర్పడినట్లు సమావేశంలో ప్రస్తావించారు. రైతులకు నష్టం కలగకుండా రాష్ట్రాలు, జిల్లాల వారీగా ఒకే విధమైన ధర విధానం అమలు చేసే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు.మూడు రాష్ట్రాల్లో సుమారు 50 వేల మంది తోతాపురి మామిడి రైతులు ఉండగా, ఒక్క చిత్తూరు జిల్లాలోనే 30 వేల మందికి పైగా రైతులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ధరలను మరింత పెంచే అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు.ప్రాసెసింగ్ యూనిట్లకు ఆర్డర్లు ఇచ్చే సంస్థలతో కూడా చర్చించి రైతులకు మెరుగైన ధరలు లభించేలా సహకరించాలని సూచించినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఫ్యాక్టరీ గుజ్జు పరిశ్రమ యజమానులతో మామిడి రైతుల సమస్యలపై చర్చించడం జరిగింది. కొందరు పరిశ్రమల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించారు,ఫ్యాక్టరీల వద్దకు వచ్చే ట్రాక్టర్లు, లారీలను వచ్చిన క్రమంలో పంపుతున్నారని, లేదా పరిశీలించడానికి ఫ్యాక్టరీలపై మరింత నిఘా ఉండే విధంగా సంబంధిత ఎమ్మార్వోలకి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.రైతుల నుంచి వచ్చిన వినతులు, సంఘాల డిమాండ్లు, ప్రజాప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు జిల్లాలో 31 జ్యూస్ ఫ్యాక్టరీలో ఉండగా అందులో 28 ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న గుజ్జు పరిశ్రమల్లో కేవలం 14 ఫ్యాక్టరీలు మాత్రమే తోతాపురి మామిడికొనుగోళ్లుచేపడుతున్నాయి. మిగిలిన పరిశ్రమలు కొనుగోళ్లకు ముందుకు వచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూఈ అంశంపై ముఖ్యమంత్రి సమక్షంలో వచ్చే వారం మరో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నరసింహ యాదవ్



తిరుపతి జూన్ 15 మనం న్యూస్ : తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్ పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలోని ఆయన ఇంట్లి వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మోహన్ కు ఘనంగా శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తి ఇలాంటి పుట్టినరోజు సుఖసంతోషాలతో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవదేవుడు కలియుగ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నానని నరసింహ యాదవ్ తెలిపారు.




## సర్ అవగాహన కార్యక్రమములో పాల్గొన్న కూటమి నాయకులు.

శ్రీకాళహస్తి, జూన్ 15,మనం న్యూస్.పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల తో ఎస్ఐఆర్ కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ గారు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ , పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, తట్టం బెడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు, శ్రీ కాళహస్తి మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వం ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసిందని, 2లో

గంజాయి రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా


## పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

- "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో యువతలో చైతన్యం.
- మాదక ద్రవ్యాల సమాచారానికి EAGLE టోల్ ఫ్రీ నంబర్ – 1972.
- BIO-Check కిట్లతో వేగవంతమైన పరీక్షలు – ప్రజల భాగస్వామ్యంతో నిర్మూలనకు నాంది.
- గంజాయి రహిత తిరుపతి జిల్లానే లక్ష్యం – ప్రజల భాగస్వామ్యంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం.




తిరుపతి జిల్లా పోలీస్ శాఖ గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఏ. శ్రీనివాసులు గారి పర్యవేక్షణలో, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో, రేణిగుంట సీఐ జయచంద్ర నాయకత్వంలో ఎస్సై శ్రీనివాసరావు మరియు పోలీసు సిబ్బంది కరకంబాడి పంచాయతీ పరిధిలోని తారకరామనగర్లో భారీ స్థాయిలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై తిరుపతి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువతను మత్తు వ్యసనాల బారిన పడకుండా కాపాడడం, 2లో

## వైఎస్ఆర్సీపీ నేతలకు హర్షిత్‌రెడ్డి శుభాకాంక్షలు



తిరుపతి రూరల్ జూన్ 15 మనంన్యూస్:చంద్రగిరి, ఎర్రావారిపాళెం మండలాలకు చెందిన వైఎస్ఆర్సీపీ నేతలకు రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని పార్టీ కార్యాలయంకు చేరుకున్న నేతలకు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రగిరి మండలం రంగంపేటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ మోనీష్‌రెడ్డి, ఎర్రావారిపాళెం మండలం యల్లమంద గ్రామంకు చెందిన విద్యార్థి విభాగం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ శ్రీకాంత్‌లకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్పసుగంధాల మధ్య వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామివారి పుష్పయాగ మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలియక సంభవించిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారని, ఈ మహోత్సవం ద్వారా సమస్త దోషాలు నివృత్తి చెంది లోకక్షేమం, భక్తుల శ్రేయస్సు కలుగుతాయని ఆలయ అర్చకులు వివరించారు.పుష్పయాగం అనంతరం స్వామి, అమ్మవార్లు గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులకు మంగళదర్శనం ప్రసాదించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధితో విమర్శలకు చెక్ పెడదాం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయంతో చిత్తూరు నియోజకవర్గాన్ని టాప్ 10లో నిలబెట్టిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సమర్థవంతమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచారని ప్రశంసించారు.

## సర్ అవగాహన కార్యక్రమములో పాల్గొన్న కూటమి నాయకులు.

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అలానే కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను రక్షించడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

మత్తుకు దూరం... ఆరోగ్యంగా ఉందాం

కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు, మహిళలు మరియు స్థానిక ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో యువతలో చైతన్యం తీసుకువస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు.

**EAGLE వ్యవస్థ ప్రజలకు భరోసా.**

మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE) గురించి ప్రజలకు వివరించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, వారికి తగిన రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**BIO-Check కిట్లతో వేగవంతమైన పరీక్షలు.**

మత్తు పదార్థాల వినియోగాన్ని త్వరితగతిన గుర్తించేందుకు BIO-Check వంటి ఆధునిక స్క్రీనింగ్ కిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా డ్రగ్స్ వినియోగదారులను వేగంగా, కచ్చితంగా గుర్తించే అవకాశం ఉందని పేర్కొన్నారు.


## ప్రజల కోసం పరితపించేగంగారపు గోపికి బర్తడే వేడుకలు!






పూతలపట్టు జూన్15 మనం న్యూస్:ప్ర జల కోసం నిత్యం పరితపించే గంగారపు గోపి కి సోమవారం రాత్రి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారంరాత్రి పూతల పట్టు జరిపించారు. చిత్తూరుజిల్లాపార్లమెంట్టిడిపి అధికార ప్రతినిధి. వావిలి తోట మాజీ ఎం,పి,టి,సి ,తెలుగు తమ్ముళ్ల అభిమాన నాయకుడు వావిల్ తోట గంగారపు గోపి బర్తడే వేడుకలు సోమవారం పూతలపట్టు మండలంలో కన్నుల పండుగగా అభిమానులునిర్వహించారు. గంగారపు గోపి ఇతర దేశాల్లో ఉండడంతో అభిమానులే బర్తేవేడుకలునిర్వహించారు. వావిల్ తోటపంచాయతీ స్వగ్రామం లక్ష్మయ్య ఊరు నుండి పూతలపట్టు వరకు అభిమానులు భారీ బ్యానర్లు కట్టి అభినందనలు తెలిపారు. పూతలపట్టు మండల కేంద్రంలో గంగారపు గోపి యూత్ సభ్యులు భారీ కేక్ తెచ్చి మండల కన్వీనర్ దొరబాబు చౌదరి చేత కట్ చేసి గోపికి అభినందనలు తెలిపి అభిమానులకు కేక్ కట్ చేసిపెట్టారు.పూతలపట్టు మండల కేంద్రంలో వాయిద్య బృందాలు బాణా సంచాలతో మారుమోగిపోయాయి. వెయ్యి మంది ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూతలపట్టు ప్రెస్ క్లబ్లో కేక్ కట్ చేసి పాత్రికేయ మిత్రులు బర్డే విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం. ఇంద్రసేన నాయుడు. మండల కన్వీనర్ దొరబాబు చౌదరి. మాజీ కన్వీనర్లు చంద్రమౌళి. రామచంద్ర నాయుడు. మాజీ మార్కెటింగ్ చైర్మన్ పుష్పరాజ్. కానిపాకం బోర్డు సభ్యులు నాగరాజు నాయుడు.జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు హిమగిరి నాయుడు. బిజెపి మండల అధ్యక్షుడుప్రసాద్.నాయకులు ఎల్ బి ఐ.లోకేష్ రెడ్డి. గుంటూరు మురళి నాయుడు.మధు కుమార్. నరసింహులు.నాదముని. భార్గవ్. అద్దంకి మోహన్. హరి. కుమార్. నితీష్. జీవన్. నిరంజన్. రెడ్డప్ప నాయుడు. రవి నాయుడు. గొడుగు చింతదాము. ఏకాంబరం.నేతాజీ నాయుడు.నాగయ్య. దాము. అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ను ప్రత్యేకంగా సన్మానించిన గుండ్లకట్టమంచి మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి.



బంగారుపాలెం జూన్ 15. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్లకట్టమంచి పంచాయతీ కి చెందిన మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి గత కొన్ని నెలలకు మునుపు యాక్సిడెంట్ ప్రమాదంలో కాలు కొంత దెబ్బ తినడంతో ఇంటి నందు విశ్రాంతి తీసుకోవడంతో ఒక సంవత్సరం పైగా వైఎస్ఆర్సిపి పార్టీకి దూరంగా ఉండిపోయారు. తిరిగి పాలేరు నందు పంచాయతీ బిఎల్ఏ సమావేశాలు జరుగుతుండడంతో, ఈ దినం నుండి పార్టీకి చురుగ్గా పాల్గొనాలని తన అనుచరులతో కలసి పాలేరు నందు జరిగిన కార్యక్రమంలో పూతలపట్టు సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ సునీల్ కుమార్ స్పందించి చంద్రారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, రైతు విభాగ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రూఫ్ టాప్ సోలార్

- "డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి" కార్యక్రమానికి 63 వినతులు
- ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి



తిరుపతి, జూన్ 15: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 63 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సీఎండీకి వివరించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ అంశంపై మాట్లాడారు. ఈ అంశంపై సిఎండి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై దశలవారీగా సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరుపై ఆయన మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతుల దరఖాస్తు సీనియారిటీ లిస్టును ఆయా సెక్షన్ కార్యాలయాల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఏపీఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ & హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, లత, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి విగ్రహం వెనుక మరో విగ్రహ ఏర్పాటు రాజకీయ కుట్రే.!!

- ప్రధాన బాహుదాకాలువలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఎలా ఇచ్చారు..?
- శివాజి విగ్రహం ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు...
- అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు..



మదనపల్లె, జూన్ 15, మనం న్యూస్: రామాయణ సృష్టికర్త శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహం వెనుక మరో విగ్రహ ఏర్పాటు రాజకీయ కుట్రే.. ఆ విగ్రహావిష్కరణను అడ్డుకుంటాం.. అంటూ వీఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌బాబు, రాష్ట్రీయ ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు హెచ్చరికలు చేస్తూ.. సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో రాతమూలకంగా ఫిర్యాదు చేశారు. ఛత్రపతి శివాజి విగ్రహం ఏర్పాటు ఆవశ్యకత ఉందని, అందుకు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన బాహుదాకాలువలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఎలా ఇచ్చారు. శివాజి విగ్రహం ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు. అయితే అధికారులు స్పందించి.. మరొక ప్రాంతానికి తరలించాలని వాల్మీకి రిజర్వేషన్ పోరాట (వీఆర్‌పీఎస్) సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌బాబు, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు డిమాండ్ చేశారు. ప్రధాన బాహుదా కాలువలో విగ్రహావిష్కరను అడ్డుకుంటామని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు ద్వారా తెలియజేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ అతి సమీపంలోని బాహుదా కాలువలో నిర్మించిన ఓ విగ్రహం ఏర్పాటును మరొక ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. నాడు బ్రిటీష్ కాలంలోనే మర్యాద రామన్న పట్నంగా పిలవబడుతున్న కాలంలో పట్టణం మీదుగా వెళుతున్న బాహుదా కాలువ గట్టుపై వాల్మీకి బోయ కులస్తుల ఆరాధ్యదైవం, రాయాయణ చరితం ద్వారా సీతారాములను ప్రపంచానికి విస్తరింపజేసిన శ్రీశ్రీశ్రీ మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం ముంబై-చెన్నై జాతీయ రహదారిగా విస్తరించింది. నాటి నుంచీ నేటి వరకు వాల్మీకి సర్కిల్‌గా పిలవబడుతూ వస్తున్నారు. 1996 జూన్ 14న ఇదే మదనపల్లె పట్టణం మీదుగా వెళుతున్న బాహుదాకాలువ పూర్తిగా వరదలతో మునిగిపోయి ప్రాణనష్టం కూడా జరిగింది. అలాంటి బాహుదా కాలువలో మున్సిపల్ అనుమతులతో ఛత్రపతి శివాజి విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. శివాజి విగ్రహం ఏర్పాటును వాల్మీకిబోయ కులసంఘాలు సంపూర్ణ మద్ధతుతో స్వాగతిస్తున్నాయి. అయితే ప్రధాన కాలువలో విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా కాలువలో పొంగిపొర్లే వరద నీరు మరింత ప్రమాదానికి గురవుతుంది.

**ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదు.:**

ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు వాల్మీకిబోయలుగా మేము వ్యతిరేకం కాదు. అధికారులు స్పందించి విగ్రహాన్ని మరొక అనువైన ప్రాంతానికి తరలించి.. విగ్రహం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్‌గానే కొనసాగిస్తూ.. "వాల్మీకి సర్కిల్" ఏర్పాటు చేయాలని వీఆర్‌పీఎస్, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రతినిధులు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణం చిత్తూరు బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి సర్కిల్ వద్ద బాహుదా కాలువలో నిర్మిస్తున్న విగ్రహాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరో అనువైన ప్రాంతానికి తరలించాలని మదనపల్లె వాల్మీకి సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బ్రిటీష్ కాలం నుంచి కొనసాగుతున్న "వాల్మీకి సర్కిల్" చారిత్రక గుర్తింపును మార్చి, కొత్త పేరుతో నామకరణం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. ఈ చర్యలను అడ్డుకోవాల్సిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, బాహుదా కాలువలో నిర్మిస్తున్న విగ్రహాన్ని మరో అనువైన ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నిత్యం రద్దీగా ఉండే చిత్తూరు బస్టాండ్ సమీపంలోని వాల్మీకి సర్కిల్‌ను మరింత ఆధునీకరించి, దాని చారిత్రక గుర్తింపును కాపాడే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు. బాహుదా కాలువలో ఏర్పాటు చేస్తున్న విగ్రహాన్ని తొలగించి మరో ప్రాంతానికి తరలించకపోతే, వాల్మీకిబోయ కుల సంఘాలు వేలాదిమందితో కలిసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.

## నగరపాలక సంస్థకు 37 వినతులు

- కమిషనర్ (ఎఫ్.ఏ.సి)శారదా దేవి.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 14మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా శివజ్యోతి నగర్ దోభిఘాట్ లో మోటార్, షెడ్ మరమ్మతులు చేయాలని, కైకాల చెరువు, శ్రీపురం కాలనీ కి రోడ్లు, భూగర్భ డ్రైనేజి ఏర్పాటు చేయాలని, రాయల్ నగర్ లో పారిశుద్య భద్రత చర్యలు చేపట్టాలని, నీటి కనెక్షన్ లేకున్నా పన్ను వస్తోంది పరిష్కరించాలని, తిమ్మినాయుడుపాలెం, బృందావన్ కాలని లో డ్రైనేజీ కనెక్షన్లు ఇప్పించాలని, మ్యాన్ హోల్ తొలగించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, జూపార్కు రోడ్డులో తన షాపు తొలగించారు నాకు గుండె జబ్బు ఉంది ఎక్కడైనా బండి పెట్టుకుని జీవించేందుకు మార్గం చూపాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, అన్నారావు కూడలి, సంజీవయ్య నగర్ వద్ద భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేపట్టాలని, తుడా అపార్ట్మెంట్ నందు కామన్ ఏరియా ఆక్రమించారు పరిష్కరించాలని, అమ్మ ఒడి నగదు జమ కాలేదు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## కురుబ లను గుర్తించిన ప్రధాని నరేంద్రమోదికి - కృతజ్ఞతలు

- కురుబ భవన్ కోసం స్థలం కేటాయించాలి
- సౌత్ ఇండియా కురబ, కురువ,కురుమ,దంగర్ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు





తిరుపతి ప్రెస్ క్లబ్ మే 15 మనం న్యూస్ : మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ,కేంద్ర హోం మంత్రివర్యులు అమిత్ షా, కేంద్ర బిజెపి అధ్యక్షులు నితిన్ నబీన్ లకు కురుబ సమాజక వర్గాన్ని గుర్తించి, కేంద్ర స్థాయి పదవులు కట్టబెట్టినందుకు సౌత్ ఇండియా కురుబ, కురువ, కురుమ, కురుబన్ మరియు దంగల్ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు , ధన్యవాదములు తెలియజేశారు.సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా కులానికి గౌరవం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు . గత ఆరు సంవత్సరాలుగా కురుబకులానికి చెందిన బండారు దత్తాత్రేయను గవర్నర్ గా కొనసాగించారని, కర్ణాటక నుంచి కురుబ కులానికి చెందిన సిహెచ్ విజయ్ శంకర్ ను మేఘాలయ గవర్నర్ పదవి ఇచ్చి గౌరవించారన్నారు.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మహారాష్ట్ర నుండి రాజ్యసభ సభ్యులుగా రామరావు వాట్ వద్యూటె ను ఎంపిక చేయడం,అదేవిధంగా కర్ణాటక నుంచి రాజ్యసభకు ప్రొఫెసర్ నాగరాజుని ఎంపిక చేయడం శుభపరిణామం అన్నారు.2024 గుజరాత్ నుండి బాబు పై దేశాయిని రాజ్యసభకు పంపడం,2014 నుంచి ఎస్పీ సింగ్ బగేల్ కి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించడం,కంటి వైద్యులు డాక్టర్ వికాస్ మహాత్మాని గతంలో రాజ్యసభకు పంపడం చాలా సంతోషమన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా గుజరాత్ కు చెందిన సాగర్ రాయిక వున్నారని,భవిష్యత్తులో కేంద్రంలో పదవులు ఇచ్చినట్టే,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లో కూడా అవకాశాలు కల్పించాలని కోరారు.కురుబ కుల అభివృద్ధి కోసం తిరుపతి చుట్టుపక్కల చంద్రగిరి, కాళహస్తి,ప్రాంతాలలో తెలంగాణ తరహాలో కురుబ కులానికి ఐదు ఎకరాల భూమి,ఐదు కోట్ల నిధులు, కనక భవనం, కనక కళ్యాణ మండపం, కనక హాస్టల్ నిర్మాణం కొరకు కేటాయించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ని, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ని మీడియా ముఖంగా కోరుతున్నట్లు చెప్పారు. త్వరలోనే వివిధ రాష్ట్రాల నుంచి మా నాయకులు కలుపుకొని ముఖ్యమంత్రిని కలుస్తామని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రెడ్డి కుమార్, మదనపల్లి అధ్యక్షులు గుడి రామాంజులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



తిరుపతి, జూన్ 15, మనం న్యూస్: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన సహాయక ఉపకరణాలను అందించడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక పట్టణంలోని బైరాగి పట్టెడ ఎంజీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సమగ్ర శిక్ష, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల జాలి చూపడం కంటే వారిలోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మూడు నుండి 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంలో 2,056 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వివిధ రకాల భత్యాలను సమగ్ర శిక్ష ద్వారా అందించినట్లు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. అలింకో సంస్థ సహకారంతో రూ.45 లక్షల విలువైన వివిధ రకాల ఉపకరణాలను 499 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకొని తమ అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఉచిత ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం సుమారు రూ.65 లక్షల వ్యయంతో వివిధ రకాల భత్యాలను అందిస్తున్నట్లు తెలిపారు.



## గంగారపు గోపి పుట్టినరోజు సందర్భంగా కాణిపాకం నిత్య అన్నదాన ట్రస్ట్ కిలక్ష విరాళం!

పూతలపట్టు జూన్ 15 మనం న్యూస్ :శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగారపు గోపికి పుట్టినరోజు సందర్భంగా సోమవారం కాణిపాకం ఆలయ ఏ.ఈ.ఓ. రవీంద్రబాబు చేతుల మీదుగాఆలయానికి లక్ష116 రూపాయలు విరాళాన్ని అందించారు పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారపు గోపి జన్మదిన సందర్భంగా ఆయన సోదరుడు తెలుగుదేశం పార్టీఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు విరాళం చెక్కు దేవస్థానం అధికారులకు అందజేశారు. వారితోపాటు పూతలపట్టు సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం .నాయకులు మధుబాబు .బూసిపల్లి దాము .తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగ విత్తన కాయలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

● రమాదేవి మండల వ్యవసాయ అధికారి.



పీలేరు జూన్ 15 మనం న్యూస్: పీలేరుమండలంలో ఖరీఫ్ 2026 సంవత్సరానికి రైతులకు అవసరమయ్యే వేరుశనగ విత్తన కాయలు రైతు సేవ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నారని పీలేరుమండల వ్యవసాయఅధికారిని రమాదేవి తెలియజేశారు. పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ విత్తన కాయల పంపిణీ సోమవారం ఉదయం ప్రారంభించారు .ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పీలేరు మండలానికి 800 క్వింటాళ్లు K-6 రకం , 800 క్వింటాళ్లు నారాయణి రకం వేరుశనగ విత్తన కాయలు 40 శాతం సబ్సిడీకి ప్రభుత్వం రైతులకు పంపిణీ చేయడానికి రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తన కాయలు అవసరమయ్యే రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకుని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు . K-6 రకం 1836 రూపాయలు 30 కిలోల బస్తాధర, నారాయణిరకం 1890 రూపాయలు 30 కిలోల బస్తా ధరకు రైతులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, డైరెక్టర్ కిషోర్ నాయుడునాయకులు వెంకటరమణారెడ్డి, బాబు, ఏ.ఇ.ఓ లు నజీర్ ,జహీర్, ఆర్.ఎస్. కె సిబ్బంది హిమబిందు రైతులు పాల్గొన్నారు.

## వావిల్ తోట హై స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ--!




పూతలపట్టు జూన్ 15 మనం న్యూస్:పూతలపట్ట మండలం వావిల్ తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులకు సోమవారం దాత నోటుపుస్తకాలు, పేన్నలు,పెన్సుల్, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను పంపిణీ చేశారు .పూతలపట్టు మండలం లక్ష్మయ్యఊరికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడుగంగారపు గోపి, జన్మదిన సందర్భంగా పాఠశాలలోనే 50 మంది విద్యార్థులకు అతని పేరు మీద నాయకులైన సింగల్ విండో ప్రెసిడెంట్ జగన్నాథం, మధుబాబు పుస్తకాలు పిల్లలకు అందించారు. కార్యక్రమంలోప్రధానో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాయకులు తదితరులు పుస్తకాలు పంపిణీ చేశారు . ఉపాధ్యాయ బృందం ,తెలుగు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణవనంలో సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారి సుడిగాలి పర్యటన

పుత్తూరు జూన్ 15 మనం న్యూస్:ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డేఅనంతరం కీళగరం లేఔట్ లో సమస్యలపై పరిశీలనప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా బెడ్షీట్లు దిండులు పంపిణీభీమునిచెరువులో మృతి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు రేషన్ డీలర్ రమేష్ బాబుకి గజమాల వేసి ఘన నివాళి అర్పించారు.తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ నారాయణవనం మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ శ్రీ కోనేటి సుమన్ కుమార్ గార్లు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాసమస్యలు పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే ) కార్యక్రమం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యవేడు సభ్యులు కోనేటి ఆదిమూలం గారు ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్య పారిశుద్ధ్య చర్యలు పరిసర పరిశుభ్రత విద్యుత్ దీపాలు మురికి కాలువల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారుఅలాగే ఎరికంబట్టు రోడ్డును బాగు చేయుటకు నిధులు మంజూరు చేయాలని తిరువట్యం, పాలమంగళం కాజు వే మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేసి ప్రజలకు కాజ్ వే సమస్య నుంచి విముక్తి కల్పించాలని కోరారుఇకపోతే కీలగరం కసిబిటా లేఔట్ లో ఖాళీగా ఉన్న ప్లాట్లను అర్హులైన పేదలకు పట్టాల రూపంలో అందిచడానికి రెవెన్యూ అధికారులు సహకరించాలని కోరారుస్థానిక సాహసం సభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు మాట్లాడుతూ భీముని చెరువులో పాఠశాల గదుల నిర్మాణానికి సంబంధించి అసంపూర్తిగా నిలిచిపోవడం పట్ల మరో 16 లక్షల రూపాయలను మంజూరు చేయాలి.

## ఇంటింటి ఓటర్ల సవరణపై తాసిల్దార్ పర్యవేక్షణ!



పూతలపట్టు జూన్ 15 మనం న్యూస్:దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ రివిజన్ ఓటరజాబితా సవరణ లో భాగంగా సోమవారం తాసిల్దార్ ఉదయ్ సంతోష్ పూతలపట్టు అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల పేర్ల నమోదు కోసం తప్పుడు తడకరా లేకుండా సక్రంగా సర్వే చేయాలని బి ఎల్ ఏ లకు సూచించారు. 2002 ప్రకారం ఉన్న ఓటర్ లిస్టు లేనివారు తగిన ఆధారాలు చూపించి ఉన్న వారిని మాత్రమే ఉన్నవారిని మాత్రమే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశవులు, కృష్ణమూర్తి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పూతలపట్టులో మామిడి గుజ్జు పరిశ్రమలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి సతీష్!

పూతలపట్టు జూన్ 15 మనం న్యూస్:పూతలపట్టు మండలం లోని పలు మామిడి గుజ్జు పరిశ్రమలను సోమవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి సతీష్ ఉద్యాన శాఖ అధికారిని లక్ష్మి ప్రసూన పరిశీలించారు. అందులో భాగంగామామిడి గుజ్జు పరిశ్రమలైన జయ భాస్కర, కూల్ బీచ్ , ఫ్రోజెన్ ట్రాపికల్స్ ను , పరిశీలించారు. అక్కడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యం తో రైతులతో ధరల గురించి అడిగి తెలుసుకున్నారు.మామిడి రైతులు ఇబ్బంది పడకుండా ఎక్కువసేపు వేచి ఉండకుండా మామిడికాయల అన్లోడింగ్ త్వరగా చేయడానికి ముందస్తుగా అనుమతితో రైతులు కోతలు చేయడానికి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

## బి. ఎన్. కండ్రిగ లో కోత్తూరు వ్యక్తి ఆత్మహత్య.



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 15,మనం న్యూస్., బిన్ కండ్రిగ మండలం పరిధిలోని ఎస్సీ హాస్టల్ ఎదురుగా ఉన్న చెట్టుకు కేవిబి పురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్. ఉమాశంకర్ అనే వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందాడు. సోమవారం ఉదయం 05గంటల ప్రాంతం లో చెట్టుకు వేలాడుతున్న మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఆ వ్యక్తి గురించి విచారణ చేపట్టగామృతుడు నగరి. ఉమాశంకర్, వయస్సు సుమారు 30-35 సంవత్సరాలు, తండ్రి వెంకటయ్య, నివాసం: కొత్తూరు గ్రామం, కేవీబీ పురం మండలంగా గుర్తించారు.

## మామిడికాయల లోడ్ బొలెరో వాహనం బోల్తా




పీలేరు జూన్ 15 మనం న్యూస్: మామిడికాయ లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడి వ్యక్తికి తీవ్ర గాయాలు. కలికిరి మండలం గుండ్లూరు నుండి తిరుపతికి మామిడికాయల లోడ్ తో వెళ్తున్న బొలెరో వాహనం సోమవారం పీలేరు బైపాస్ రోడ్డులో టైర్ పంచరయ్యి బోల్తా పడింది. వాహనంలో ఉన్న అసిఫ్ 27 గాయాలు కావడంతో స్థానికులు 108కి ఫోన్ చేసి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స కొరకు తరలించారు. వాహనంలో ఉన్న మామిడికాయలు చెల్లాచెదురుగా రోడ్డు పైన పడ్డట్టు స్థానికులు తెలిపారు.

## కమ్మపల్లి దాడులలో 8 మంది పై పోలీసు కేసులు

● న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా...డేరంగుల పద్మావతి


చిన్నగొట్టిగల్లు జూన్ 15 మనం న్యూస్:చి న్నగొట్టిగల్లు మండలం, తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ,ఓరుగంటివారిపల్లికి చెందిన డేరంగుల చెంగల్ రాయులు భార్య పద్మావతి పై ప్రత్యర్థులు దాడి చేసి గాయపరిచిన సంఘటనతో భాకరాపేట పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు,కమ్మపల్లికి చెందిన ఆత్మకూరి రాజగోపాల్ నాయుడు, శోభారాణి, పవన్ నాయుడు, వీరపల్లి జయలక్ష్మి,గిరి ప్రసాద్ నాయుడు,దివ్య, మీనాక్షి, కుమార్ నాయుడులపై 118(1),79,351(3), ఆర్ /డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్ లు వంటి సెక్షన్ లతో కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా బాధితురాలు డేరంగుల పద్మావతి తెలిపిన వివరాలు మేరకు కమ్మపల్లి ప్రాంతంలో ఉన్న 72/1, 76, 85/2 నెంబర్ గల ఇంటి పట్టాలను గ్రామకంఠం సర్వే నెంబర్ 76నందు పేదలకు ఇంటి స్థలాలుగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు .గురువారం మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో తమకు సంబందించిన పట్టా స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టడం కొరకు జెసిబి యంత్ర సహాయంతో చదును చేస్తుండగా రాజకీయ పలుకుబడి కలిగిన ఆత్మకూరి రాజగోపాల్ నాయుడు అతని బంధుమిత్రులుతో కలిసి హింసను ప్రేరేపిస్తూ తన పై దాడి చేస్తూ కట్టెలతో కొట్టి, రక్త గాయాలు పాలు చేసారని తెలిపారు.గతంలో డేరంగుల శివశంకర్ తో 2020నుంచి రాజగోపాల్ నాయుడుకి విభేదాలు ఉన్నాయని అప్పట్లో తీసిన వీడియోలను ఇప్పటికి వాడుకుంటున్నారని,తనకు న్యాయం జరిగే వరకు న్యాయం పోరాటం చేస్తానన్నారు.

## జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు జ్యేష్టాభిషేకం



తిరుమల,జూన్ 15,మనం న్యూస్:జూన్ 26 నుండి 28వ తేదీ వరకు తిరుమలలోని శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది.ప్రతి సంవత్సరం జ్యేష్ఠమాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేట్లుగా మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు.సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువును ''అభిద్యేయక అభిషేకం'' అని కూడా అంటారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనములైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.మొదటిరోజు శ్రీ మలయప్పస్వామివారికి ఉన్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు, అభిషేకాలు పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ తర్వాత శ్రీ స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండవరోజు ముత్యాల కవచం సమర్పిస్తారు. మూడవరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని పునః సమర్పిస్తారు.ఈ బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే ఏడాది జ్యేష్ఠాభిషేకం సమయంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పాల్గొంటారు.ఆర్జిత సేవలు రద్దుకాగా జ్యేష్ఠాభిషేకాన్ని పురస్కరించుకుని జూన్ 28వ తేదిన కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టీటీడీ రద్దు చేసింది.

## గోవిందయ్యకు అల్లూరి సీతారామరాజు పురస్కారం



తిరుపతి మే 15 మనం న్యూస్ : ప్రముఖ రవి రచయిత గొడుగు చింత గోవిందయ్యకు అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారం ను అందజేశారని తెలిపారు. చిత్తూరు పట్టణంలో భారతీయతెలుగు రచయితల సమాఖ్య అూరి సీతారామరాజు దేశభక్తిపై కవిసమ్మేవనం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత, వక్త, వ్యాఖ్యాత లకు చిత్తూరు కొరిగిరెడ్డిపల్లి ట్రెయిన్ వాక్స్ అకాడమి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీ నారాయణస్వామి అధ్యక్షత వహించారు:-"ప్రముఖ సాహితీ వేత్త, సాహితి -కేసరి డాక్టర్ మర్రిపుండి .దేవేందరావు నేతృత్వంలో జరిగిన ఈ సభకు విశిష్ట అతిధులుగా గోవిందన్, అనంత పద్మనాభన్, దాని చక్రవర్తి, నందిపాటి చక్రపాణి, రెడ్డిపల్లి షాజహాన్, మరి పుండి కన్నయ్యనాయుడు మొదలియార్, రఘు పతి, వరలక్ష్మి, ఉషారాణి, సంధ్యా శర్మ, కీర్తిప్రియ మొదలగు కవులు, కవయిత్రులు పాల్గొన్నారు, సభకు విచ్చేసిన పలువురు సాహితీ మిత్రులు అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారం అందుకున్న . గొడుగుచింత గోవిందయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ అవార్డు తో మొత్తం 69 అవార్డులు అందుకునుందకు ప్రముఖకవి గోవిందూరు, ఇలాంటి పురస్కారాలు అందుకోవడం చాలా సంతోషంగా వుందని తెలియజేశారు.

## ఓటర్ల సవరణపై నిర్దేశిత గడువులోపు పూర్తి కాకపోతే బాధ్యులపై శాఖపరమైనచర్యలు తప్పవు!

● తాసిల్దార్ ఉదయ్ సంతోష్



పూతలపట్టు జూన్ 15 మనం న్యూస్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై నిర్దేశిత గడువులోపుగా పనులు పూర్తి కాకపోతే బాధితులపై శాఖాపరమైన, క్రమశిక్షణ చర్యలు తప్పవని పూతలపట్టు తాసిల్దార్ ఉదయ్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశం మందిరంలో సర్ 2026 కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కార్యక్రమం వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది వివిధ పార్టీ నాయకులు తోసమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా తాసిల్దార్ ఉదయ్ సంతోష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం పూర్తి చేయాలని ఆయన అన్నారు. ప్రత్యేక ఓటర్లు జాబితా సమీక్ష సమావేశంలో భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువు లోగా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయడం ప్రతి బి. ఎల్ .ఎ. ల. బాధ్యత అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసే నమోదు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావాలన్నారు. డూప్లికేట్ ఓట్లు రెండు మూడు ఉన్న ఓట్లు తొలగింపులు అనర్హులు ఓట్లు జాబితాలో లేకుండా ముందు జాగ్రత్త చర్య తీసుకోవాలని సూచించారు. వంటి అంశాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగరాజు డిటి మహేశ్వరి మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా నిర్వహించండి

● తహశీల్దార్ మధుసూదన్ రావు.

● పీ జి ఆర్ ఎస్ లో సమస్యలపై 10 వినతులు

● స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశం.




రామచంద్రపురం: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ) కార్యక్రమాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా చేపట్టాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలకు బి ఎల్ ఏ లు, తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లతో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు 2022 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసి ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(SIR... 2026) నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలకు చెందిన బి ఎల్ ఎ లు కూడా ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన కొత్తవారికి ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పది సమస్యలపై ప్రజలు ఎన్నికలు సమర్పించారని ఆయన తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, ఎంఈఓ లు వి మార్కండేయ నాయుడు, జయ వేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, డిప్యూటీ తహశీల్దార్లుఎం అన్వర్ భాష, అమృత, వీఆర్వో శ్రీనివాసులు, ప్రదీప్ నాయుడు, రాజశేఖర్, నరసింహులు, మల్లికార్జున్ రెడ్డి, ఝాన్సీ రాణి, వెంకటరమణ, వంశీకృష్ణ, బిఎల్వోలు, బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల శిక్షణ కేంద్రానికి పాత్రికేయుడు విమన్ కుమార్ చేయూత

● దివ్యాంగుల సేవ - దైవసాన్నిధ్యానికి సరైన త్రోవ

● వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి



సమాజంలో వెనుకబడ్డ వికలాంగుల ఆర్థిక, సామాజిక పురోభివృద్ధికి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, చేతివృత్తులలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు, వారిని జనజీవన స్రవంతిలో కలిపేందుకు, దివ్యాంగుల స్వావలంబన దిశగా ముందడుగు వేయడానికి ఉపకరిస్తాయని, ఆదిశగా పాత్రికేయుడు విమన్ కుమార్ తన జన్మదిన కానుకగా దివ్యాంగులకు చిరుసాయం అందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ షోకాజ్ రిపోర్టర్ బోనాల విమన్ కుమార్ 36వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వికలాంగుల కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దివ్యాంగుల మధ్య ఆయన జన్మదిన కేక్ కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జర్నలిస్టు విమన్ కుమార్ దివ్యాంగుల శిక్షణా కేంద్రంలో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి , కార్యవర్గసభ్యులు శివాజీ రాజారెడ్డి, బాబు, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి , కుట్టుశిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాళ్యం జూన్15 మనం న్యూస్ శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:3ర్య0 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు.



## స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు అవ్వండి.

● కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.

స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రతి చిన్నారికి
## విద్యా హక్కు చిన్నారికి భవిష్యత్తు కై హక్కు




సదుం జూన్ 15,మనం న్యూస్:బా ల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా, జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సదుంలో పలు దుకాణాలు వెల్డింగ్ షాపులు మరియు చికెన్ సెంటర్లు పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ లేబర్ ఆఫీసర్ జగదీష్ సిబ్బందితోపాటు గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు విద్య, వైద్య, పోలీసు, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యాచరణను నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి దామోదర,మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నటువంటి సీఆర్పీలు, సిబ్బంది,లావణ్య శివకుమార్ పోలీసు సిబ్బంది పురుషోత్తం శిశు సంక్షేమశాఖ చౌడేశ్వరి రెడ్డి కుమారి జోహిత,అంగన్వాడి,తో పాటు లేబర్ డిపార్ట్మెంట్ ముని దినేష్ మరియు వర్తక వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిగుంటలో ఉచిత వైద్య శిబిరం
## దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన



తొట్టంబేడు, జూన్ 15,మనం న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు స్టెప్స్ ప్రాజెక్ట్ అధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు మండలం మామిడిగుంట గ్రామంలో ప్రజలకు ఆరోగ్యం మరియు దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ ఐసీటీసీ క్యాంపు ద్వారా గ్రామస్తులకు బీపీ, షుగర్, సిఫిలిస్, హెచ్ఐవి మరియు వివిధ రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి, తగిన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవ్, స్టెప్స్ ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్, స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.

## ఏపీజీబీ, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సమన్వయంతో క్లెయిమ్ పరిష్కారం..

● సుమలతకు 5 లక్షల చెక్కు అందజేసిన ఆర్ఎం కామేశ్వరరావు




శ్రీకాళహస్తి, జూన్ 15 (మనం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శ్రీకాళహస్తి శాఖ అధ్వర్యంలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను విజయవంతంగా పరిష్కరించి, బాధిత కుటుంబానికి రూ. 5,00,000/- విలువైన చెక్కును అందజేశారు. కమ్మకొత్తూరు గ్రామానికి చెందిన గుడ్లూరు నరేంద్ర ఏపీజీబీ బ్యాంకులో వ్యక్తిగత ప్రమాద బీమా పథకానికి ఎన్రోల్ చేసుకోగా, ఇటీవల జరిగిన ఒక దురదృష్టకర ప్రమాదంలో ఆయన మరణించారు. దీంతో బ్యాంకు మరియు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, మృతుని నామినీ గుడ్లూరు సుమలతకు రూ. 5 లక్షల బీమా పరిహార చెక్కును ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ యన్. కామేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ యన్. కామేశ్వరరావుతో పాటు ఆర్వో స్టాఫ్ యం. శివకుమార్, హజరత్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ యం. వి. రమణయ్య, కేర్ హెల్త్ ఆఫీసర్స్ యం. లోకేశ్వర, యం. రవి మరియు స్థానిక బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి.

● ఏపీ రైతు సంఘం డిమేండ్.

శ్రీకాళహస్తి, జూన్ 15,మనం న్యూస్. అన్నదాతల నడ్డి విరుస్తున్న యూరియా యాప్(ఏపీఎయిమ్స్)ను తక్షణమే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండు చేశారు. యూరియా యాప్ కు వ్యతిరేకంగా స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పంటల సాగులో నత్రజని లోటును భర్తీ చేస్తున్న యూరియా సరఫరాలో కేంద్రం కోత పెట్టడం సిగ్గు చేటన్నారు. కార్పొరేట్లకు వేల కోట్లు రాయితీ ఇస్తున్న మోడీ రైతులకిచ్చే యూరియాపై ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే యాప్ ను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు, పురుగు మందుల ధరల పట్టికను ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. నకిలీ మందులు, విత్తనాలను నిరోధించి రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలనీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీఏ రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాధం, రాజా, కే.చంద్ర, కే. సుబ్రమణ్యం, విజయమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Skt 1,ఏ డి ఏ కి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు.
7:16 PM
bravi994966
+91 99496 66368
Forwarded
Skt1.
7:16 PM
Ragireddypalli Nagaraja

# సీఎస్ఐఆర్ - సీఎఫ్టీఆర్ఐ, మైసూరుతో టీటీడీ అవగాహన ఒప్పందం

● ప్రసాదాల తయారీ, నిల్వ, నాణ్యత పరీక్షల్లో శాస్త్రీయ విధానాల అమలుకు భాగస్వామ్యం
● శ్రీవారి ప్రసాదాల భద్రత, పోషక విలువలు, నాణ్యత మరింత మెరుగుపరచడమే లక్ష్యం



తిరుపతి(టిటిడి), జూన్ 15, మనం న్యూస్:శ్రీవారి ప్రసాదాలు మరియు టీటీడీ ఆధ్వర్యంలో తయారై, పంపిణీ అయ్యే ఆహార పదార్థాలు అత్యున్నత భద్రతా ప్రమాణాలు, పోషక విలువలు, నాణ్యతతో భక్తులకు అందేలా చేయడంతో పాటు వాటి సంప్రదాయ స్వరూపాన్ని పరిరక్షించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ) మరియు సీఎస్ఐఆర్–సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ), మైసూరు మధ్య సోమవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది.ఈ ఒప్పందం ద్వారా టీటీడీ ఆహార నిర్వహణ వ్యవస్థల్లో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టనున్నారు.

ఒప్పందంలోని ముఖ్యాంశాలు:భద్రత, నాణ్యత నియంత్రణ బలోపేతం: ముడి పదార్థాల కొనుగోలు, ఆహార తయారీ, పంపిణీ ప్రక్రియలలో కఠినమైన నాణ్యత నియంత్రణ ప్రమాణాలు, ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్ఓపీలు), పర్యవేక్షణ వ్యవస్థలను టీటీడీ–సీఎఫ్టీఆర్ఐ సంయుక్త బృందాలు రూపొందించి అమలు చేస్తాయి.ఆధునికీకరణకు మార్గదర్శకత్వం:నిల్వ, నాణ్యత పరీక్షలు, ముడి పదార్థాల కొనుగోలు వ్యవస్థల ఆధునికీకరణకు సీఎఫ్టీఆర్ఐ సాంకేతిక సలహాలు అందిస్తుంది. శాస్త్రీయంగా ధృవీకరించిన సాంకేతికతలు, ఉత్తమ విధానాల అమలు ద్వారా కలుషిత ప్రమాదాలను తగ్గించి, నాణ్యతలో స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది. ప్రసాదాల సంరక్షణ: ప్రసాదాల అసలైన రుచి, నాణ్యత, సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా వాటి నిల్వ కాలాన్ని పెంచేందుకు పరిశోధన ఆధారిత ప్యాకేజింగ్ విధానాలు, సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తారు.సిబ్బందికి ప్రత్యేక శిక్షణ:టీటీడీలో పనిచేసే ఆహార విశ్లేషకులు, ఆహార నిర్వహణ సిబ్బందికి ఆధునిక విశ్లేషణ పద్ధతులు, నమూనాల సేకరణ విధానాలు, కలుషిత పదార్థాల గుర్తింపు, నెయ్యి స్వచ్ఛత పరీక్షలు, సుగంధ లక్షణాల విశ్లేషణ వంటి అంశాలపై సీఎఫ్టీఆర్ఐ శాస్త్రవేత్తలు శిక్షణ అందిస్తారు.నిపుణుల ప్రత్యక్ష పర్యవేక్షణ:సీఎఫ్టీఆర్ఐకు చెందిన సీనియర్ శాస్త్రవేత్తలు టీటీడీ ఆహార తయారీ, నిల్వ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి, అమలు ప్రక్రియలు, ధృవీకరణ అధ్యయనాలు, నిల్వ మరియు కొనుగోలు ప్రణాళికల మెరుగుదలకు మార్గనిర్దేశం చేస్తారు.ఈ భాగస్వామ్యం ద్వారా శ్రీవారి ప్రసాదాలు మరియు టీటీడీ ఆహార సేవలు సంప్రదాయ పవిత్రతను కాపాడుకుంటూనే శాస్త్రీయ ప్రమాణాలతో మరింత నాణ్యంగా, భద్రంగా భక్తులకు అందనున్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 461 అర్జీలు



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి:జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతిరుపతి, జూన్ 15, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ 270, సర్వే 20, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 14, హోం 16, పంచాయతీరాజ్ 19, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ 01, ఎస్ ఎస్ ఎల్ ఆర్ 19, రూరల్ డెవలప్మెంట్ 03, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 05, ఏపీ ఎస్పీడీసీఎల్ 4, ఏపీఎస్ఆర్టీసీ 02, సివిల్ సప్లై 11, తుడా 02, ఫారెస్ట్ 03, స్కూల్ ఎడ్యుకేషన్ 09, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ 23, వాటర్ రిసోర్సెస్ 05, ఎల్ డి ఎం 01, టూరిజం 01, ఫ్యామిలీ వెల్ఫేర్ 04, ఏపీఐఐసి 02, ఫిషరీస్ 02, ట్రైబల్ వెల్ఫేర్ 04, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 01, మెటర్నరీ హాస్పిటల్ 01, సమగ్ర శిక్ష అభియాన్ 01, టీటీడీ 01, రుయా 01, నేషనల్ హైవేస్ 02, ఆర్డబ్ల్యూఎస్ 01, హౌసింగ్ 01, ఎండోమెంట్ 07, ఎంజెపిఏపిబిసిడబ్ల్యు ఆర్ 02 మొత్తం 461 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా
# తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

● మద్యం సేవించి వాహనాలు నడిపిన 27 మందిపై కేసులు నమోదు
● ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 38 మందిపై చర్యలు
● మొత్తం రూ.2,81,400 జరిమానాలు విధించిన న్యాయస్థానం.

తిరుపతి జిల్లా : ఈ రోజు (15-06-2026) తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ గారి పర్యవేక్షణలో తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 27 మంది వాహనదారులను గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరించిన మరో 38 మందిపై కూడా కేసులు నమోదు చేశారు.వాహన తనిఖీల సందర్భంగా పట్టుబడిన 27 మంది నిందితులను గౌరవ ప్రథమ ప్రత్యేక న్యాయ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతిలో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ధనలక్ష్మి గారు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.2,70,000 జరిమానా విధించారు.అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 38 మందికి ఒక్కొక్కరికి రూ.300 చొప్పున మొత్తం రూ.11,400 జరిమానా విధించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశముందని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జిల్లా వ్యాప్తంగా నిరంతర ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి.

● ఏపీ రైతు సంఘం డిమేండ్.

శ్రీకాళహస్తి, జూన్ 15,మనం న్యూస్. అన్నదాతల నడ్డి విరుస్తున్న యూరియా యాప్(ఏపీఎయిమ్స్)ను తక్షణమే రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండు చేశారు. యూరియా యాప్ కు వ్యతిరేకంగా స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పంటల సాగులో నత్రజని లోటును భర్తీ చేస్తున్న యూరియా సరఫరాలో కేంద్రం కోత పెట్టడం సిగ్గు చేటన్నారు. కార్పొరేట్లకు వేల కోట్లు రాయితీ ఇస్తున్న మోడీ రైతులకిచ్చే యూరియాపై ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే యాప్ ను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు, పురుగు మందుల ధరల పట్టికను ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. నకిలీ మందులు, విత్తనాలను నిరోధించి రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలనీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడీఏ రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాధం, రాజా, కే.చంద్ర, కే. సుబ్రమణ్యం, విజయమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.






## బర్డ్ హాస్పిటల్ కి 10 లక్షల విరాళం

తిరుపతి జూన్ 15 మనం న్యూస్:టిటిడి ఆధ్వర్యంలో సేవలందిస్తున్న బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రిలో గతంలో స్వాంతన పొందిన దివ్యాంగుడు 10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలు, దివ్యాంగులకు ఆపన్నహస్తం అందిస్తూ సమాజంలో వారికి మహోన్నత స్థానం కల్పిస్తోంది. బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్ గా డాక్టర్ గుడారు జగదీష్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్వవైభవానికి కృషి చేస్తున్నారు. డాక్టర్ గా డైరెక్టర్ గా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురు దాతలు బర్డ్ ట్రస్ట్ కు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. సెరిబ్రల్ పాలసీతో బాధపడుతున్న సందీప్ కు 1995 బర్డ్ ఆసుపత్రిలో డాక్టర్ గుడారు జగదీష్ వద్ద శ్రస్త చికిత్స పాటు వైద్యం పొందడం జరిగింది. అటు తర్వాత ఉన్నత విద్యను అభ్యసించి సాఫ్ట్ వేర్ సంస్థలో కొలువు సాధించారు. తాజాగా బెంగళూరులో ఎన్వీఐడిఐఎ సంస్థలో పని చేస్తున్న పులి సందీప్ కుమార్తె పేరిట తన కుటుంబ సభ్యులతో కలసి 10 లక్షల వెయ్యిన్ని పదహారు రూపాయల విరాళాన్ని బర్డ్ ట్రస్టు కు అందించాలని నిర్ణయించుకున్నారు. ఆమేరకు సోమవారం డైరెక్టర్ సూచనల మేరకు బర్డ్ ఆసుపత్రి మెడికల్ సూపర్నెండెంట్ డాక్టర్ వెంకారెడ్డి కి అందజేశారు. నిరుపేదలకు, అర్థులకు వైద్యం అందించేందుకు వినియోగించాలని దాత కోరారు. భవిష్యత్తులో డాక్టర్ గుడారు జగదీష్ స్ఫూర్తితో బర్డ్ ట్రస్ట్ కు భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.

## కలికిరి లో ఘనంగా
## షేక్ హనీఫ్ జన్మదిన వేడుకలు*



కలికిరి జూన్ 15 : మనం న్యూస్ :సమాజసేవకుడు, కోవిడ్ జేయేసీ వ్యవస్థాపకులు, వైకాపా కలికిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ హనీఫ్ జన్మదిన వేడుకలు కలికిరి పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక బీడీ కాలనీ ఏజెన్సీస్ ఆవరణలో సోమవారం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. కోవిడ్ 19 వ్యాధి ప్రభలి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో సమస్యలు గమనించి కోవిడ్ 19 జేయేసీ పేరు తో యువత ను ఒక బృందం ఏర్పాటు చేసి తన సొంత ఖర్చులతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మానతావాది షేక్ హనీఫ్ అని కొనియాడారు. కోవిడ్ తో మృతి చెందిన వారి అంత్యక్రియలు చేయడానికి తమ సొంత కుటుంబ సభ్యులు భయపడి ముందుకు రాని సమయంలో తన కోవిడ్ 19 జేయేసీ బృందం తో సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించడం ఆయనకే చెల్లిందని ప్రశంసించారు. లాక్ డౌన్ తో పేదలకు ఇళ్ల పరిమితమై ఆహారం దొరకని సమయంలో ఎంతో మంది కి ఉచితంగా ఆహారం అందించి అన్నదాత గా మారారని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కలికిరి మండల పార్టీ అధ్యక్షుడు చింతల రమేష్ కుమార్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాహుల్ చక్రవర్తి రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్టిడి హరి, శామ్యూల్, శేఖర్ రెడ్డి, మధు రెడ్డి, శివాజీ, సమీవుల్లా, ద్వారకనాధరెడ్డి, ఖాజా, షౌకత్ అలి, ఆఫ్రిద్, సుభహాన్, నరేష్, బావాజాన్, తదితరులు పాల్గొన్నారు

## లింగనిర్ధారణ నిషేధ చట్ట ఉల్లంఘనపై సమాచారం కొరకు టోల్ ఫ్రీ నంబర్



తిరుపతిటౌన్, జూన్ 15, మనం న్యూస్:ఆడ శిశువుల సంరక్షణ కొరకు భ్రూణహత్యల నివారణకై అమల్లో ఉన్న పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 18002332447 ను ఏర్పాటు చేసిందని ,పీసీపీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘించేవారి గురించి సమాచారం ఇచ్చేందుకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తి గోప్యనంగా ఉంచుతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా, వీ.బాలకృష్ణనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గర్భంలో పెరిగే శిశువు ఆడా, మగా అని చెప్పడం,లింగనిర్ధారణ సేవలను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం చట్ట విరుద్ధం.ఇటువంటి కార్యకలాపాలు సమాజంలో లింగ అసమానత్వాన్ని పెంచి ఆడ శిశువుల జనన నిష్పత్తిని తగ్గిస్తాయి.ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అమల్లో ఉన్న పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. కావున పై చట్ట ఉల్లంఘన గురించి ప్రజలెవరైనా 18002332447 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని ,అందిన ప్రతి ఫిర్యాదును అధికారులచే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ తెలిపారు.